నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు 07

బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి
## సహకరిస్తాను
- మంత్రిని అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**బోథ్: సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**



బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాగ సానుకూలంగా స్పందించరాని ఆడే గజేందర్ అన్నారు. త్వరలోనే బోథ్ నియోజకవర్గంకు మరిన్ని నిధులు మంజూరుకు సహకరిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతరెడ్డి,యువ నాయకులు యండి.సద్దాం,మౌలానా తదితరులు ఉన్నారు.

విద్య రంగ అభివృద్ధిపై
## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. ( మిగితా..2లో )

విద్యార్థులకు నాణ్యమైన
## విద్యా బోధన అందించాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే


2లో

మంత్రి జూపల్లి పర్యటన
## ఏర్పాట్లను పరిశీలించిన
జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

2లో


తెలంగాణ తొలి పొద్దు
## కాళోజీ
- సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధకృష్ణ
2లో

తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని
## "కాళోజీ"
2లో
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



కలెక్టరేట్‌లో ఘనంగా
ప్రజాకవి కాళోజీ నారాయణరావు
## జయంతి వేడుకలు
2లో

ప్రజా కవి కాళోజీ ఆశయాలతో
## జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం
- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**
సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తన నవలల ద్వారా తెలియజేసిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలలో ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌లతో కలిసి హాజరై కాళు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిగితా 2లో

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ :**



జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహశిల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణ పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. జిల్లాలోని గ్రామాలలో ఆక్రమణ గురైన అటవీ భూమికి సంబంధించి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులకు చట్ట పరంగా నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలలో ఆక్రమిత వ్యక్తుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సి.ఐ.లు, లక్షెట్టిపేట తహశిల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 10 సెప్టెంబర్ 2025

# విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు





విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని "కాళోజీ" - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాలోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ ఆశయాలతో జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆ రోజులలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తన నవలల ద్వారా సమాజానికి తెలియజేసి ప్రజలందరినీ సంఘటితం చేశారని తెలిపారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక తీసుకొస్తుందని చాటి చెప్పారని చెప్పారు. మన తెలుగు భాషకు, మాసాకు పట్టం కట్టాలని తన రచనలతో ఎందరికో స్ఫూర్తిని ఇచ్చారని అన్నారు. కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం సంతోషంగా ఉందని, మహాకవి కాళోజి ఆశయాల సాధనకు అందరం సమిష్టిగా కృషిచేసి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి పొద్దు కాళోజీ - సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ నారాయణరావు (జననం సెప్టెంబరు 9, 1914 – మరణం నవంబరు 13, 2002) "కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులు. అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క



ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణకిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు.అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు అని అన్నారు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడిందని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి–అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. అదేవిధంగా మందమర్రి ఏరియాలో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను




పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట సమయంలో సిబ్బంది శుభ్రత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలలకు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**నిర్మల్ సెప్టెంబర్09,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ సమీపంలోని చంద్రశేఖర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసే స్టాళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పలు పథకాల కింద ధ్రువీకరణ పత్రాల పంపిణీకి సంబంధించి, ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. అదేవిధంగా స్టాల్స్, సీటింగ్, స్టేజ్, పార్కింగ్ వంటి అంశాలను పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశిత సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు రాజు, సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**నిర్మల్,సెప్టెంబర్09,సూర్య మేజర్ న్యూస్:** కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు అందజేసిందని గుర్తుచేశారు. కాళోజీ పుట్టినరోజుని



తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాలకు వారి గొప్పతనం చేరువవుతుందని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, మోహన్ సింగ్, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో రహదారులపై ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ తో కలిసి రోడ్లు భవనాలు,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, జిల్లా రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ, విద్యుత్, ఆర్. టి. సి., మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు, కల్వర్టులు అవసరమైన చోట వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనదారుడు సీట్ బెల్ట్ / హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, స్పీడ్ గన్స్, ప్రతి కిలోమీటర్ కు ఒకటి చొప్పున సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదం సంభవించినట్లయితే వెంటనే అంబులెన్స్ లను ఘటన ప్రాంతానికి పంపించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జాతీయ రహదారిపై ఇరువైపులా గల విద్యా సంస్థలలో రహదారి నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, రహదారులకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలపై రేడియం స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. సిర్పూర్-బెజ్జూర్-ఆసిఫాబాద్-ఉట్నూర్ రహదారులపై ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎస్.పి.మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో 19 ప్రమాదాలు జరిగాయని, మద్యం సేవించి వాహనాలు నడిపిన 3 వేల 124 మంది పై



కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి. ఈ. ఈ. రాజశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్ చందర్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శేషరావు, మున్సిపల్ కమిషనర్ గజానన్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

**శ్రీరాంపూర్ సెప్టెంబర్ 08 సూర్యా మేజర్ న్యూస్**

ప్రతీ ఉద్యోగి నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే గనులు, భూగర్భ గనుల జీవిత కాలం పెరిగి సంస్థ మనుగడ సాధ్యమన్నారు శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్, ఉద్యోగులు, అధికారులు ఆ దిశగా రక్షణతో



కూడిన ఉత్పతి సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్కే 5 గని ఈ అండ్ ఎం సూపర్వైజర్లు, మైనింగ్ స్టాఫ్ తో ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్కే 5 గనికి సంస్థ నిర్ణయించిన 2.7 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని ఆ దిశగా గని అధికారులు, ఈ అండ్ ఎం సూపర్వైజర్లు, మైనింగ్ స్టాఫ్, ఉద్యోగులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఏరియాలోని అన్ని గనులు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియాను అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగుల గైర్హాజరు ఉత్పత్తి సాధన పై ప్రభావం చూపుతుందన్నారు. యువ ఉద్యోగులు ప్రతిరోజు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించి హాజరు శాతం పెంపు ద్వారా సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేలా కృషి చేయాలని గని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక కెమెరా 100 పోలీసులతో సమానం

### - 50 సీసీ కెమెరాలు ప్రారంభం- కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఐటీడీఏ పీఓ- సీసీటీవీ నిఘా నీడలో ఉట్నూర్ ,ఇంద్రవెల్లి మండల కేంద్రాలు- ఉట్నూరు పోలీస్ స్టేషన్ నందు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ, ఐటిడిఏ పిఓ, ఏఎస్పి ఉట్నూర్- 30 రోజుల బ్యాక్అప్‌తో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగం- నిష్ణాతులైన సిబ్బందితో 24 గంటలు పర్యవేక్షణ- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఉట్నూర్ , సెప్టెంబర్09, సూర్య మేజర్ న్యూస్ :**

నేరాల నియంత్రణ మరియు నేరాలను అరికట్టడానికి ఉట్నూర్ మరియు ఇంద్రవెల్లి మండల కేంద్రాలలో 50 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు కమాండ్ కంట్రోల్ సెంటర్ మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా ,ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తుందని ఎలాంటి సమస్యలనైనా ఛేదించేందుకు వీలుగా సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఉట్నూర్ నందు ప్రారంభించిన కమాండ్ కంట్రోల్స్ సెంటర్లో ఉట్నూరు నందు 37 సీసీటీవీ కెమెరాలు , ఇంద్రవెల్లి నందు 13 సీసీటీవీ కెమెరాలతో ప్రధానమైన కూడళ్లను సీసీటీవీ నిఘానేత్రంలో ఉండి, నిష్ణాతులైన సిబ్బందిచే 24 గంటలు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభించిన సిటీ కెమెరాలు అధునాతన టెక్నాలజీని సాంకేతికతను కలిగి ఉన్నాయని రాత్రి సమయంలో, పగటి సమయంలో తేడా లేకుండా సరైన స్పష్టమైన దృశ్యాలను చూపిస్తుందని, 30 రోజుల బ్యాక్అప్ తో కలిగిన వాటిని ఈరోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ సీసీటీవీ కెమెరాలకు సహకరించిన ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తాకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివాసుల ఖిల్లా ఉండేటువంటి ఉట్నూర్ ఇంద్రవెల్లిలలో ఎలాంటి నేరాలకు ఆస్కారం లేకుండా నేరస్తులను త్వరితగతిన పట్టుకునేందుకు మరియు దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కారకులను గుర్తించడంలో ఈ సీసీటీవీ కెమెరాలు తమ వంతు కీలక పాత్ర పోషిస్తూ కేసు చేతనలో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సిఐ మడవి ప్రసాద్, నార్నూర్ సీఐ పి ప్రభాకర్, ఎస్సైలు కె ప్రవీణ్, అఖిల్, మనోహర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# జిల్లాలో ఇసుక లభ్యతపై నివేదికలు రూపొందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజ్ న్యూస్ :**

జిల్లాలో ఇసుక లభ్యతపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి జిల్లాలోని నదులు, వాగులు, చెక్ డ్యాములు, ప్రాజెక్టులు, చెరువులలో ఇసుక లభ్యతపై రెవెన్యూ, గనులు భూగర్భ శాఖ, నీటిపారుదల శాఖ, నీటి వనరుల శాఖ, అటవీశాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక లభ్యతపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని



తెలిపారు. జిల్లాలోని నదులు, వాగులు, చెక్ డ్యాములు, చెరువులు, ప్రాజెక్టులలో ఉన్న ఇసుక లభ్యతలు అంచనా వేయడానికి, సంబంధిత శాఖల అధికారులు ఉమ్మడిగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి లభ్యతపై అంచనాలు రూపొందించి ఈ నెల 20వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. నివేదిక వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా సర్వే కమిటీ నివేదికను టి.జి.ఎం.డి.సి. పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైనూర్ లో సాండ్ బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఎ.డి. గంగాధరరావు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుణవంతరావు, భూగర్భ నీటి వనరుల శాఖ, అటవీ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ గ్రామీణ బ్యాంకు కొత్త మేనేజర్‌గా వేణు ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**సిరికొండ,సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుకి మంగళవారం కొత్త మేనేజర్‌గా వేణు ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపార వేత్తలకు రుణ సౌకర్యాలు, పథకాల ద్వారా ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. బ్యాంకు సిబ్బంది సహకారంతో మండలంలోని ప్రతి గ్రామానికి ఆర్థిక సేవలు చేరేలా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# రచనల ద్వారా ప్రజలకు స్ఫూర్తి నింపిన ప్రజాకవి కాళోజీ

## - మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు

**మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

కలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవితలు, రచనల ద్వారా ప్రజలకు స్ఫూర్తి నింపిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, ప్రజాకవి, పద్మ విభూషణ్, స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111వ జయంతి ఉత్సవ వేడుకను (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు పాల్గొని ప్రజాకవి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా, వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందనీ అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కాళోజీకి నివాళులు అర్పించిన వారిలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ ఎం సుమతి, మేనేజర్ టి రాజేశ్వరి, రెవిన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం తిరుపతమ్మ, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్లు ఏం మనోజ్ కుమార్, బుక్య రాజ్ కుమార్, ఏ సాయి నిఖిల్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, ఎస్ పూర్ణచందర్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏం గోపికృష్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత**

**మంచిర్యాల,సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం రోజున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్,సెప్టెంబర్09,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ముడి సరుకులు, మ్యాన్ పవర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లభించిన అనుమతులు, వివిధ దశల వారిగా నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక కష్టాలు ఉన్న వారిని గుర్తించి, మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించాలని పేర్కొన్నారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, మండల ప్రత్యేక అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరా

## మూడో కన్ను లాంటిది







**తలమడుగు సెప్టెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్:** ఇంట్లో ఉన్న వస్తువులు, చేసులో ఉన్న వస్తువులు ఆఖరికి గుడిలో ఉన్న ఆ దేవుడి ఆభరణాలు సైతం దొంగతనానికి గురికాక తప్పడం లేదు. అధికారులు ప్రజలను ఎంత అప్రమత్తంగా ఉండాలన్న దొంగతనం చేసే వ్యక్తులు కొత్త రకంగా ఆలోచిస్తూ అప్డేట్ వర్షన్ లో దొంగతనం చేస్తూనే ఉన్నారు. ఎవరికి తెలియకుండా జేబులో ఉన్న పర్సు మెడలో ఉన్న చైను ఇంట్లో ఉన్న నగలు డబ్బులు విలువ గల వస్తువులు అంతేకాదు ఇంటి బయట ఉన్న టు వీలర్ త్రీ వీలర్ ఆఖరికి ట్రాక్టర్ లు సైతం దొంగతనానికి గురవుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. కానీ దీనికి పరిష్కారం పోలీస్ అధికారులకు చెప్తాం కదా వాళ్లే చూసుకుంటారు అని అనుకుంటారు. పోలీసులు సైతం ఎంతకని వెతుకుతారు వాళ్లు సహాయ శక్తుల కృషిచేసి ఎంతోకొంత మందిని దొంగతనం చేసిన వాళ్ళని పట్టుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.కానీ మరికొంతమంది కళ్ళు కప్పి దొంగతనం చేసిన వాళ్లు రాజుల బయట సమాజంలో తిరుగుతున్నారు వస్తువులు దొరకని పోయిన వాళ్ళు ఆవేదన చెందుతూనే ఉన్నారు. వీటికి పరిష్కారం ఏమీ లేదు అని అనుకోవడం మన అవివేకం మనం కొత్త వస్త్రాలకు, ఇంటి పనికి, వ్యవసాయానికి, వ్యాపారానికి, వాహనాలకు రకరకాల పనులకు గాను ఎన్నో డబ్బులను ప్రతిరోజు ఖర్చు చేస్తూనే ఉంటాం. ఖర్చు చేసిన వస్తువులు కూడా కనబడకుండా పోతూనే ఉన్నాయి. మన వస్తువులను ఇప్పటికైనా పోకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. పోలీస్ అధికారులు ప్రతిసారి చెప్తూనే ఉంటారు. సీసీ కెమెరాలను అమర్చుకోవాలని అది మూడో కన్ను లాంటిది అని కానీ ప్రజలు ఇప్పటికీ వస్తువులు పోతున్న కెమెరాలు మాత్రం పెట్టుకోవడం లేదు. ఎంతో డబ్బులు ఖర్చు చేస్తున్నారు సీసీ కెమెరాలు బయట మార్కెట్లో రూ.3000 నుంచి మొబైల్ ఫోన్ తో మనం ఎక్కడున్నా మన ఇంటి దగ్గర మన సీసీ కెమెరా పెట్టిన ప్రదేశాన్ని చూసుకునే సీసీ కెమెరాలు సైతం దొరుకుతున్నాయి . ప్రతి ఒక్కరు వారి వారి ఇంటిదగ్గర ఆలయాల దగ్గర మీ వాహనాలు ఉన్న ప్రదేశంలో కెమెరాలను అమర్చుకుంటే ఎక్కడ దొంగతనమైన వెంటనే అధికారులకు దొంగతనమైందని సమాచారం చేరవేయగానే మీరు పెట్టినటువంటి ఆ సీసీ కెమెరాలు ఆధారంగా మన ఏవైతే వస్తువులు దొంగతనానికి గురైయ్యాయో ఈ కెమెరాల ద్వారా త్వరగా ఆ దొంగను పట్టుకొని మన వస్తువులు మనకు అప్పజెప్పి దొంగతనం చేసిన వ్యక్తిని చట్ట ప్రకారం శిక్షను అధికారులు వేస్తారు. ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచించి కెమెరాలు పెట్టుకుంటారో లేదో చూడాల్సిందే.

# పాత బెల్లంపల్లిలో పిడుగుపడి మహిళ మృతి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై మహిళా వ్యవసాయకూలి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆదిముల్ల గెల్లుపద్మ, ఆదిముల్ల మహేందర్ ప్రతి చేనులో కలుపు పనులు చేసేందుకు ఆదిముల్ల పావని, గాంద్రపు అంజలి, నన్నర్ల భాగ్య, మరో ఇద్దరు మహిళా వ్యవసాయ కూలీలతో కలిసి ప్రతి పంటలో కలుపు తీస్తున్నారు. ఇంతలోనే ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇదే క్రమంలో భారీ శబ్దం పిడుగు వేసింది. ఈ సంఘటన లో గెల్లుపద్మ అనే వ్యవసాయ మహిళా కూలి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామానికి చెందిన ఆదిముల్ల మహేందర్ ప్రతి చేనులో గెల్లుపద్మ మరికొంత మహిళల తో కలిసి కలుపు తీసే పనిలో నిమగ్నమయ్యారు ఇంతలోనే ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా ఒక్క సారిగా పిడుగు వేసింది. ఈ సంఘటనలో గ్రామానికి చెందిన గెల్లపద్మ (45) అనే వ్యవసాయ కూలి అక్కడి కక్కడే మృతి చెందారు.పిడుగు దాటికి మిగతా వ్యవసాయ మహిళా కూలీలు పరుగులు తీశారు .ఈ ఘటన లో గ్రామానికి ఆదిముల్ల పావని స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. మిగతా మహిళా కూలీలు సురక్షితంగా బయట పడ్డారు.ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ సంఘటన స్థలాన్ని సందర్శించి మృత దేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గెల్లుపద్మకు భర్త వెంకటి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే బెల్లంపల్లి మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కారుకూరి రామచందర్ ఆసుపత్రికి చేరుకొని మృతురాలి కుటుంబాన్ని ఓదార్చారు. ప్రభుత్వపరంగా ఆపద్బాంధు పథకం ద్వారా ఈ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

# రక్షణతో ఉత్పత్తి సాధన

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి ఉద్యోగులు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ బొగ్గు ఉత్పత్తిలో బాగస్వాములు కావాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున



ఖైరిగురు ఉపరితల గని వద్ద రక్షణ, ప్రథమ చికిత్స పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఇటీవలే బెల్లంపల్లి ఏరియా కు ప్రథమ చికిత్సలో సింగరేణి వ్యాప్తంగా మొదటి బహుమతి, రక్షణలో గ్రూప్ త్రీలో ప్రథమ బహుమతి రావడం ప్రశంసనీయం అన్నారు. బహుమతులను సమావేశంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ఇంటినుంచే రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశాల్లో రక్షణ పరికరాలను ధరించకుండా పనులు చేయవద్దని సూచించారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పు డు ప్రథమ చికిత్స పై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రక్షణ, ప్రథమ చికిత్స లో ఖైరిగురు ఉపరితల గనికి బహుమతులు రావడం పట్ల అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, పిఓ మచ్చగిరి నరేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్, సేఫ్టీ అధికారి గౌతమ్ రాజేష్ రెడ్డి, సంక్షేమ అధికారి రజినికుమార్, పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

**కాసిపేట,సెప్టెంబర్ 9,సూర్య మేజర్ న్యూస్** మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య ముత్యంపల్లి ప్రాథమిక పాఠశాలను, మోడల్ స్కూల్ హాస్టల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ వసతి గృహమును మధ్యాహ్న భోజన సమయంలో సందర్శించి భోజనం రుచి చూశారు. కొంతమంది విద్యార్థులను హాస్టల్ వివరములు అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ వసతి గృహ కేర్ టేకర్ కు పలు సూచనలు చేశారు.హాస్టల్ కి సంబంధించిన ప్రొవిజన్స్, రిజిస్టర్లు రికార్డులను పరిశీలించారు.ఒక ఏఎన్ఎం కి పోస్టింగ్ ఇచ్చినప్పటికి జాయిన్ అవ్వకపోవడంతో ఆ పోస్టును త్వరలో ఇంకొకరితో భర్తీ చేస్తామన్నారు.విద్యాశాఖ అధికారి వెంట మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి ఉన్నారు.



## వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్షలు

**మందమర్రి, సెప్టెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి సేవ సమితి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ కోర్సుల లో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్.ఓ టు జిఎం విజయ ప్రసాద్ మరియు పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ అధ్యక్షతన మందమర్రి లోని సిఈఆర్ క్లబ్బులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 344 మంది టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ కోర్సులకు రాత పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు, ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ పి.ఓ శంకర్, జె.అనసూయ రీజినల్ ఆఫీసర్ ఖాది మరియు విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, మరియు మందమర్రి సేవా సమితి ఫ్యాకల్టీ లు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం,కాళోజీ జయంతి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాలోజీ భావజాలంలో ఎంత లోతైన





ఆలోచన కలిగి ఉందో గమనించవచ్చు అని వారు పద్మశ్రీ ,పద్మ విభీషణ్ వంటి బిరుదుల్ని పొందడమే కాదు తమ సమాజ స్థాపనకై వారు ఎంతో కృషి చేశారని సమాజంలోని వ్యత్యాసాలను ఎండగాడుతూ అనేకమైన కవితల్ని రచించారన్నారు. తెలుగు సహాయాచార్యులు రాజు మాట్లాడుతూ బడి పలుకుల భాష కాదు పలుకు బడుల భాష కావాలని ఉన్నది ఉన్నట్టు చెప్పే వాళ్ళను దూరం చేసుకుంటాం లేనిది ఉన్నట్లుగా చెప్పే వాళ్ళను తేలికగా నమ్మేస్తాం మనం నిజం తెలుసుకునేలోపు నిజాయితీగా ప్రేమించిన వాళ్ళను దూరం చేసుకుంటాం "అదే జీవితం" అంటారు కాళోజీ అని వారన్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1,2 ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆరే.రాజు,డా. ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్,ఐక్యూఏసి కోఆర్డినేటర్ రవికుమార్,డా.పవన్ కుమార్,డా.భీమ్ రావ్,డా.పీజీ రెడ్డి, డా.శంకర్,గుంత సుధాకర్,డా.సంతోష్ కుమార్,డా.నహెదా, డా.కల్పన,దివ్య,రామ్మోహన్, సురేందర్,మజర్, అబ్దుల్లా,కిషన్,శ్రావణ్య అర్షియ ఉజ్మ సమరిన్ వాహిద్ ఇర్ఫాన్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేయడం జరిగింది.

## పలువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ సెప్టెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రనికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ లతీఫ్ తాతా



జాఫర్ ఇటీవలే స్వర్గీయులైనా విషయం తెలుసుకున్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వ ం ం ౕ ళ ౕ వా ౦ౕ ం పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గ అనంతరం మొహమ్మద్ కాశీం గుండెపోటు తో ఇటీవలే స్వర్గీయులైరూ వారి కుటుంబా సభ్యులను మరియు షేక్ లాతిప్ రోడ్డు ప్రమాదంలో కాలు ప్యాకర్ అవ్వాగా వారిని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సుంకిడి గ్రామానికి చెందిన పలువురు సిడం మహదు,కోట్నాక్ చిత్రు జాదవ్ సాయి కిరణ్ ను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,వీరితో పాటు మండల నాయకులు పెంటన్న, చందు, ఎక్బల్, రోవీదాష్, సూర్యకాంతం, రంజాన్, లక్ష్మణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## స్టేట్మెంట్ రికార్డ్

**కాసిపేట, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని మోడల్ స్కూల్ ఆవరణలో ఇటీవల వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి చొప్పరి అక్షిత ఇంటికి వెళ్లి స్టేట్మెంట్ రికార్డు చేసుకున్న బెల్లంపల్లి న్యాయమూర్తి ముఖేష్. ఇటీవల అక్షితను మోడల్



స్కూల్ ఆవరణలో వీధి కుక్కలు దాడి చేయగా తల భాగంలో గాయాలు కాగా పత్రికలో వచ్చిన వార్త కథనాలకు స్పందించిన న్యాయమూర్తి సుమోటోగా కేసును తీసుకున్నారు. మంగళవారం చిన్నారి రక్షిత ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, సంఘటన జరిగిన విధానాన్ని రికార్డు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, న్యాయవాదులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

**కాసిపేట, సెప్టెంబర్ 9,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో ని మండల పరిషత్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సత్యనారాయణ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, ఈజీఎస్ ఏపీవో నవీన్ కుమార్, తిరుపతి, శ్రీదేవి, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

### - కాళోజి జయంతి ఉత్సవ వేడుకలు

మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, ప్రజాకవి, పద్మ విభూషణ్, స్వర్గీయ కాళోజి నారాయణ రావు 111వ జయంతిని పురస్కరించుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.






మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజాకవి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తన సాహిత్య రచనల ద్వారా ప్రజలకు స్పూర్తి నింపిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు. సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్పూర్తి నింపారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే ఊపిరిగా జీవించిన ప్రజాకవి అని ఆయన సేవలను కొనియాడారు. అలాగే మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పరిశుద్య పనులను, పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, ఐకెపి ఎపిఎం రామ్ చందర్, కార్యాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి పాలజ్ కర్ర వినాయకుని లడ్డు ప్రసాదం

**కుబీర్,సెప్టెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన పాలజ్ వినాయకుని పవిత్రమైన నవరాత్రులు పూజలు విశిష్టమైన పూజలు అందుకున్న లడ్డును వేలం పాటలో



సామాజిక సేవకుడు, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పందరి ఒక లక్ష రెండు వేల రూపాయలకు దక్కించుకోగా,అట్టి మహా ప్రసాదాన్ని తన కుబీర్ గ్రామంలోని గడప గడపకు పేద, మధ్య, ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఇంటికి లడ్డును పంచడంతో, భక్తులు ఎంతో సంతోషిస్తున్నారు. ఇంతటి మహా ప్రసాదం మా ఇంటి వరకు రావడం మా అదృష్టమని వృద్ధులు అంటూ ఉంటే, సాప పందరి మాట్లాడుతూ మా అమ్మ సాప లక్ష్మి జ్ఞాపకార్థంగా గత సంవత్సరం నుండి ఈ విధంగా ప్రతి ఇంటికి లడ్డూను చేర్చాలని నిర్ణయించుకున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కందుర్ చోటా సాయినాథ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి భైంసా ప్రతినిధులు మాలేవార్ గోవింద్, గంధముల ప్రకాష్, మిత్రులు కోల్సిక్వార్ సతీష్ పలువురు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులను పట్టించుకొని అధికారులు,ప్రభుత్వం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

విష జ్వరాలతో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో విద్యార్థుల పరిస్థితి దయానీయంగా మారింది.దీన్ని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు తీవ్రంగా ఖండించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం కనబరుస్తుందనీ,అసలే సీజనల్ వ్యాధులతో అనారోగ్యాల బారిన పడి హాస్పిటల్ లో వందలాది మంది చికిత్స పొందుతున్నారు.హాస్టల్ నుండి విద్యార్థులను ఇంటికి పంపిస్తున్నారు హాస్టల్ లో సరైన వైద్యం లేక,దోమ తెరలు, ఫాన్స్,సరిగ్గా భోజన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందనీ అన్నారు.ప్రభుత్వం హాస్టల్స్ అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు.వెంటనే హాస్టల్స్ లలో అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లల భవిష్యత్తు ను కాపాడాలని లేని యెడల హాస్టల్స్ ముందర పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు రామోజీవార్ గంగప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జన్మదిన వేడుకలు

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్:** తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు 111వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు, కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి డిప్యూటీ తాసిల్దార్ సంతోష్ మాట్లాడుతూ ఈ దినోత్సవాన్ని తెలంగాణ తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటారన్నారు కాళోజి తన కలంతో ప్రజల్లో ఉత్తేజాన్ని నింపారన్నారు ఒక్క అక్షరాన్ని ఆ విధంగా మరిచి ప్రజలకు అందించారన్నారు కాళోజి స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు తన రచనలతో తెలంగాణ ప్రజలను జాగృతం చేశాడన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి సాగులో అంతర పంటలతో అదనపు ఆదాయం
### - వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి

**మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్.**

మామిడి సాగులో అంతర పంటల వేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం



తిరుపతి అన్నారు. మండలంలోని మామిడిగట్టు గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు మామిడిలో అంతర పంటల సాగు ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో 650 ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా, 550 ఎకరాల మామిడి తోటలు గత 30 సంవత్సరాలుగా సాగు చేస్తూ మామిడిగట్టు నామధ్యేయాన్ని సార్ధకం చేసుకున్న గ్రామంగా గుర్తింపు ఉందని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా మామిడిలో సరైన దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోటలను పూర్తిగా తీసివేయకుండా మామిడి తోటల మధ్యలో అంతర పంటలుగా కూరగాయలు, పత్తి, మినుములు పప్పు ధాన్యాలు, వరి, సుగంధ ద్రవ్యాలు అల్లం, పసుపు, పూల మొక్కలు వంటి పంటలు సాగు చేయవచ్చని అన్నారు. ముఖ్యంగా పప్పు ధాన్యాలు సాగు చేయడం ద్వారా నత్రజని స్థిరీకరణ జరిగి భూమి పాటు పెరిగి మామిడి తోటలు కూడా మంచి కాపు నిస్తాయని, తద్వారా భూమి వినియోగం పెరుగుతుందని, పెట్టుబడి తగ్గించడంతోపాటు భూమికి అవసరమైన పోషకాలను ఈ పంటలు అందిస్తాయని, దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు పప్పు ధాన్యాల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. పప్పు ధాన్యాల మద్దతు ధరతో పాటు పత్తికి కూడా రూపాయలు 8000 క్వింటాలకి మద్దతు ధర ఉన్నందున, ఒక ఎకరాకి 6 నుంచి 8 క్వింటాల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని తద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. అంతర పంటల ఎంపికలో మామిడి చెట్లతో పోటీ పడని తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పూర్తి ప్రదాత కాళోజీ

**భైంసా రూరల్,సెప్టెంబర్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు పి.సురేశ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేసి ప్రజాకవిగా పేరు పొందాడని,ఆయన జయంతిని 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. రాజేశ్వర్,పండరి,మహేష్,సిద్దిరాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



## యూరియా కొరకు రోడ్డెక్కి రాస్తారోకో చేస్తున్న రైతన్న

**కాగజ్నగర్, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

కోమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు , (భట్టు పెల్లి చౌరస్తాలో) మంగళవారం రోజు యూరియా కొరకు రైతులు రోడ్డు మీద ధర్నాకు దిగారు . దీంతో ఇరువైపుల భారిగా నిలిచిన వాహనాలు . ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు



యూరియాను సామాన్య రైతులకు కాకుండా పలుకుబడి ఉన్న బడా రైతులకు పెద్ద ఎత్తున యూరియా అక్రమంగా సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు? పంట చేతికి వచ్చే సమయానికి కావాలని పాలకులు, అధికారులు చిన్న, సన్నకారు రైతులకు యూరియా సరఫరా చేయకుండా జాప్యం చేస్తున్నారని గత నెలలో యూరియా బస్తాలకు టోకెన్లు ఇచ్చి ఇప్పటివరకు యూరియా సరఫరా చేయకుండా రేయింబ వళ్లు వ్యవసాయ శాఖ కార్యాలయం చుట్టూ తిప్పుతూ సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా మా పంటలను కాపాడాలని అందుకోసం యూరియాను తక్షణమే అందరికీ అందేలా చూడాలని వారు ప్రాదయపడుతున్నారు.

## ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 9,సూర్య మేజర్ న్యూస్:

కాళోజి జయంతి వేడుకను పురస్కరించుకొని మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ భాష,యాస,సంస్కృతి గొప్పతనాన్ని ప్రాంతీయ భాష యొక్క మాధుర్యాన్ని సభను ఉద్దేశించి వివరించారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు తెలుగు భాగం శాఖ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర హరీష్ కుమార్,అధ్యాపకులు రాజు మోరె, మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి జీవిత విశేషాలను వివరిస్తూ సామాజిక అన్యాయం జరిగినచోట కాళోజి ధిక్కారస్వరం.నాగొడవగా వినబడేదని అన్నారు.జీవితకాలం ప్రజల



కోసం,ప్రాంతీయతత్వం కోసం, తెలంగాణ భాష యాస కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాయోధుడు కాళోజీ అని కొనియాడారు. ప్రతి విద్యార్థి సామాజిక న్యాయం,భాషాభివృద్ధి కోసం పోరాడే మరొక కాళోజి కావాలని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ టి గంగయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం కుమారస్వామి, డాక్టర్ కే రాజయ్య, ఎన్సిసి కేర్ టేకర్ జె మహేష్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగాదిపతి ఎం కనకలక్ష్మి,అధ్యాపకులు,వి కరుణాకర్, మధుసూదన్, నవీన్, త్రివేణి, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకు వ్రాత పరీక్షలు

**మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో శిక్షణ పూర్తయిన





మహిళా అభ్యర్థులకు వ్రాత పరీక్షలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మందమర్రి ఏరియా సింగరేణి సేవ సమితి ద్వారా టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ లాంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఏరియా ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ అధ్యక్షతన ఏరియాలోని సిఈఆర్ క్లబ్బులో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 344 మంది మహిళలకు మంగళవారం వ్రాత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి మార్గాలను చూపుతూ వారిని ఆర్థికంగా స్వయం సమృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు, ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి సంపాదించుకొని మీ కుటుంబాలకు మార్గదర్శకంగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ శంకర్, జె అనసూయ రీజినల్ ఆఫీసర్ ఖాది గ్రామోధ్యోగ్ %ః% విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ , సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ హైదరాబాద్ శివకుమార్, ఏరియా సేవా సమితి అధ్యాపకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలనుజయప్రదం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,ఏఐటీయూసీ





జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ, మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని కోరారు.సాయుధ పోరాట చరిత్రను, అమరవీరుల త్యాగాలను సెమినార్లు, సదస్సులు సమావేశాలు నిర్వహించి నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాటు చేయాలి కోరారు.సెప్టెంబర్ 17న ముగింపు సభ హైదరాబాద్,రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ముగింపు సభకు పార్టీ ప్రజా సంఘాల శ్రేణులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలి పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి, విముక్తి కోసం నిజాం నవాబులకు వ్యతిరేకంగా జమీందారు, జాగీర్థాలు, దేశముఖ్ భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందే ఈ పోరాటం అన్నారు. పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగిందన్నరు. భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభ ద్వారా తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపు ఇచ్చి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మగ్దూం మొహియుద్దీన్ లు గేరిల్లా దళాలను ఏర్పాటు చేసి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి,పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐది అన్నారు.ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలారు పోరాట ఉద్యమస్ఫూర్తిగానే హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనం చేసి నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగిందన్నారు. భారత దేశ స్వాతంత్రం వచ్చింది,కానీ ఈనాడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి హిందూ, ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తూ చెప్పడం జరుగుతుందన్నారు. స్వాతంత్రం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ, ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదు అన్నారు.ఆ చరిత్ర వారికి తెలియదు, ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర కర్ణాటక ఉండేది అన్నారు.ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు.సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, కళిందర్ అలీ ఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, కుంచాల శంకరయ్య, కాదండి సాంబయ్య, పూజారి రామన్న, ఎగుడ మొండి, నాయకులు, నరసయ్య, రాయమల్లు తదితరులు,పాల్గొన్నారు.

## రాజీ మార్గమే... రాజ మార్గం

### జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోగలరు

**- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

వివాదాలు అనేవి పెంచుకోవాలను కుంటే జీవితకాలం కొనసాగుతాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసి పోతాయని, రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన ఆసిఫాబాద్, సిర్పూర్ (టీ) కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీపై కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను



పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, వ్యక్తుల పై దాడి చేసే కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను, వినియోగించు కోవాలనుకునే వారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్ట్ కానిస్టేబుల్స్ ని సంప్రదించాలని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

## కలోజి నారాయణ సేవలు మరువలేనివి

### ఎన్ ఎస్ ఎస్ పి ఓ స్వామి

**నేరడిగొండ సెప్టెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ, స్వామి



మాట్లాడుతూ కాళోజి నారాయణ సేవలు మరువలేనివి అన్నారు . అన్యాయాన్ని ఎదిరించిన వాడు నాకు ఆరాధ్యుడని అని అన్న మాటలు తెలంగాణ ప్రజానానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా వంతంగా ఉంటాయని వారు తెలంగాణ సమాజానికి శిర స్మరణీయులని గుర్తు చేశారు. తెలుగు అధ్యాపకులు నాగోరావ్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవితం తెలంగాణ ప్రజలకు ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షబానా తరన్నుమ్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా కాళోజి జయంతి

## ఉత్సవాలు జరిపిన ఎంపీడీవో

**కాగజ్నగర్, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు తెలంగాణ భాషను, మాధుర్యాన్ని తన రచనలలో ఎలుగెత్తి చాటిన సాహితీ శిఖరం, ప్రజాకవి కాళోజీ నారాయణరావు



జయంతి ఉత్సవాలు ఎంపిడీఓ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏపీఓ పూర్ణిమ, కార్యదర్శి సాయి క్రృష్ణ, కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతల ఆకలి తీరుస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

**కాగజ్నగర్, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయ సమీపంలో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు మంగళవారం యూరియా కోసం వచ్చి ఆకలితో అలమటిస్తూ పడిగా పలు బడుతున్న రైతులకు స్థానిక నాయకులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంభాగౌని సులోచన-సంతోష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com

బుధవారం 10 సెప్టెంబర్ 2025

### మతకలహాలకు దారితీసే విధంగా

## మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం సరి కాదు

### -కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్:**

మతకలహాలకు దారితీసే విధంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం సరి కాదుని కాంగ్రెస్ నాయకులు హితావు పలికారు.మంగళవారం ఎమ్మెల్యే నివాసం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేశం,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రావుల అనిల్,పట్టణ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వెంకట సాయి మాట్లాడుతూ హిందూ ఉత్సవ సమితి వేదిక పైన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ఆసందర్భంగా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.అసలైన హిందుత్వ భావాలు కలిగిన



వ్యక్తి,అన్ని మతాలు కావాలనుకున్న వ్యక్తి పెద్దలు ప్రేమ్ సాగర్ రావు అన్నారు.అయోధ్య రామ మందిరం నిర్మాణం అప్పుడు ప్రతి సంవత్సరము ఉగాది రోజున కొన్ని వేల మందికి అన్నదానాలు చేస్తూ,నిత్య హోమాలు చేస్తూ,లోక కళ్యాణం కోసం పాటుపడే వ్యక్తి ప్రేమ్ సాగర్ రావు అన్నారు.హిందుత్వం కోసం మీరేం చేశారని ప్రశ్నించారు.గత 20 సంవత్సరాలలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు.మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుని అనే ముందు మీరు ఎన్ని పార్టీలు మారారో ఆలోచించుకోండి అని అన్నారు.ప్రేమ్ సాగర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు వారి తనయుడు విజిత్ రావు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని హితావు పలికారు.ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు.మంచిర్యాలకి గుండాయిజం,గంజాయి మొదలు పెట్టింది విజిత రావు అని అన్నారు.బీసీలకు సంచితస్థానం ప్రేమ్ సాగర్ రావు కల్పిస్తున్నారని అన్నారు.టీపీసీసీ ఉపాధ్యక్షులుగా,పట్టణాధ్యక్షుడుగా,బ్లాక్ అధ్యక్షులుగా,యూత్ అధ్యక్షులుగా,ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులుగా బిసి బిడ్డల్ని మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.బీసీలకు మీరేం చేశారు మాకు తెలియజేయాలని కోరారు.హిందూ ఉత్సవ సమితి వేదిక పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు.ప్రజలను రెచ్చగొట్టడానికి అశాంతి వాతావరణం కలగజేయాలని,ప్రేమ్ సాగర్ రావు ని బదనం చేయాలని విఫల ప్రయత్నం చేశారని అన్నారు.ఇది కేవలం ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల లో లేకున్నా కూడా అధికారులతో,నాయకులతో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కానీ,వరద సమయంలో కానీ రైతుల కష్టాల్లో గాని,అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే అసహనంతో ఇలాంటి వ్యాఖ్యలు చేసి రెచ్చగొట్టే ధోరణి తో మతకలహాలకు దారితీసే విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు.నిమర్జనం సమయంలో అల్లర్లు సహజమని కానీ ప్రేమ్ సాగర్ రావు చేయబట్టి అల్లరి అవుతున్నాయి అన్న మాట తగదని అన్నారు.గత 10 సంవత్సరల నుంచి ఎన్ని ఎఫ్ ఐ ఆర్ అయినవో లు చూడండి అన్నారు.ఆరోజు ఆ సందర్భంలో తూముల నరేష్ సహితంగా ఆలోచించి మైకు లాక్కోవడం వల్ల ఎలాంటి గొడవలు కాలేదని లేకుంటే ప్రేమ్ సాగర్ రావు అభిమానుల ఆగ్రహానికి బాదులయ్యేవారని అన్నారు.ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎవరైనా అంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఊరుకునేది లేదని అన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని న్యాయస్థానం ఆవరణలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. మేడ్చల్ కోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ న్యాయవాది సురేష్ పై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. దాడికి గురైన న్యాయవాదికి సంఘీభావం తెలియజేశారు. న్యాయవాది రక్షణ చట్టం కోసం డిమాండ్ చేస్తూ న్యాయవాదులు నినాదించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, జనరల్ సెక్రటరీ ఎస్ ప్రదీప్ కుమార్, ఏ జి పి సత్యం, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గడిగొప్పుల కిరణ్ కుమార్, గాండ్ల సత్యనారాయణ, జి పద్మ, పాల్సన్, రెడ్డి మల్ల ప్రకాశం, మల్లికార్జున్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




### అగ్ని వీర్ అదుర్స్

## సభ్యత్వానికి ప్రజల నుండి విశేష స్పందన

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో 100 మంది సభ్యులతో వచ్చే విద్యా సంవత్సరం ఏర్పాటు కానున్న అగ్ని వీర్ సొసైటీ పాఠశాల సభ్యత్వం కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. సోమవారం రోజు పెట్రోల్ బంక్ యజమాని లోకిని రాము, ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్షులు గుడి మందుల



శ్రీహరి, బోధనలో అనుభవం కలిగిన ఉపాధ్యాయిని గోదావరి జాయిన్ అయినారు. మంగళవారం రోజు కాలేరి వెంకటేశం, గోదూరు నర్సయ్య, ఆది నరేందర్, రామ్ రాజశేఖర్, బండారి శ్రీనివాస్, మేసు గంగేశ్వర్, కీర్తి చిన్న మల్లేష్ శ్రీదేవి, ప్రముఖ విద్యావేత్త బండారి సత్తన్న జాయిన్ అయినారు. అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ఈ సొసైటీ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు అమంద శంకర్ తెలిపినారు. అమ్మ నాన్న ఆస్తి లేని అనాధ పిల్లలకు ఉచిత విద్య, ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపినారు. ఈ పాఠశాలలో ప్రజల ఆర్థిక పరిస్థితిని బట్టి ఫీజులు తీసుకుంటామని అన్నారు. నిరుపేద విద్యార్థులకు కేవలం సంవత్సరానికి 5000 రూపాయల ఫీజు మాత్రమే తీసుకుంటున్నట్లు ఆయన తెలిపినారు. విద్యార్థులకు చదువుతోపాటు వృత్తి విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపినారు. ఉదయం,సాయంత్రం వేళల్లో విద్యార్థులకు రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, కరాటే, వివిధ రకాల ఆటలు నేర్పించనున్నట్లు ఆయన తెలిపినారు. సైనిక్ స్కూల్ తరహాలో ఈ పాఠశాల పనిచేస్తుందని, విద్యార్థులలో దేశభక్తిని నింపుతామని, సమాజ స్పృహను పెంపొందింప చేస్తామని, పెద్దలపట్ల బాధ్యతగా ఎలా ఉండాలో నేర్పుతామని అన్నారు. దేశభక్తి ని, సమాజ సేవను, వ్యక్తి బాధ్యతలను పెంపొందించడానికి ఏర్పాటు అవుతున్న అగ్ని వీర్ పాఠశాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఇప్పటివరకు ఈ సొసైటీలో 60 మంది సభ్యులు చేరినారని, ఇంకా 40 మందికి అవకాశం ఉందని తెలియజేసినారు.

## తలమల కోలాంగూడ లో వైద్య శిభిరం

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 09, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తలమల గిరిజన గ్రామంలోని ఆదివాసీ కోలాంగూడ లో మంగళవారం నాడు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో



వైద్య శిభిరం నిర్వహించినట్లు వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి వారికి చికిత్స అందించామని అలాగే మరో ఇద్దరిని టీబీ అనుమానితులుగా గుర్తించి నిర్ధారణ కొరకు వారిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి రెఫర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పిల్లలకు గర్భిణీలకు ఇచ్చే వ్యాక్సినేషన్ పై వారికి అవగాహన కల్పించి మరో 20 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు బీపీ , షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశామని అన్నారు. ఈ వైద్య శిభిరం లో ఎంఎల్ హెచ్ పి సుమలత , ఏఎన్ఎం మంకుబాయి, పంచాయితీ సెక్రేటరి హరీష్ , హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్ ,ఇసాక్ అహ్మద్ ఆశావర్కర్ బొజ్జుబాయి తదితరులు పాల్గొన్నారు.



### రచనల ద్వారా ప్రజలకు చైతన్యం

## కల్పించిన ప్రజాకవి కాళోజీ

### సింగరేణి జిఎం కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు

### ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

కలాన్ని ఆయుధంగా మార్చుకుని తన రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు అని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, ప్రజాకవి, పద్మ విభూషణ్, స్వర్గీయ కాళోజి నారాయణ రావు 111వ జయంతి వేడుక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరై ప్రజాకవి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని



తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడని, రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట అని అన్నారు. ‘నా గొడవ’ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల



ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయని, “పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది” అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా, వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. ‘అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి- అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి, అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు’ అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ అని ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని జిఎం పిలుపునిచ్చారు. అదేవిధంగా మందమర్రి ఏరియాలో ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి దిశగా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, జిఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు పోటీల్లో పోటీపడి ప్రతిభ చాటిన చిన్నారులు

### రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు

### చిచ్చర పిడుగులను అభినందించిన ఎస్ఐ రాజశేఖర్

**మందమర్రి, సెప్టెంబర్ 9, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన చిన్నారులు పోటీ పడి తమ సత్తాను చాటి పతకాలు సాధించి, మూడవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు ఎంపికైన చిన్నారులను పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ అభినందించారు. సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ రాజశేఖర్ విచ్చేసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి చిన్నారులను అభినందించారు. ఈ నెల 7వ తారీఖున కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్ లో మూడవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ అండ్ కరాటే పోటీలకు కుంగ్ ఫూ నుంచి ప్రథమ స్థానంలో పట్టణానికి చెందిన విద్యార్థులు అద్విక్, ద్వితీయ స్థానంలో పెండ్యాల శ్రీకృతి, శాన్విత్, తృతీయ స్థానంలో విష్ణు వర్ధన్, యశ్వంత్ వర్మ లు ఎంపికైనట్లు మస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

